పాఠం

# 20. శ్రీకృష్ణ శతకం

నీవే తల్లివి తండ్రివి
నీవే నాతోడు నీడ నీవే సఖుడౌ
నీవే గురుడవు దైవము
నీవే నా పతియు గతియు నిజముగ కృష్ణా!





నారాయణ! పరమేశ్వర
ధారాధర నీలదేహా! దానవ వైరీ!
క్షీరాబ్ధి శయన! యదుకుల
వీరా! ననుగావు కరుణ వెలయగ కృష్ణా!

హరియను రెండక్షరములు
హరియించును పాతకముల నంబుజనాభా!
హరి నీ నామ మహత్వము
హరిహరి పొగడంగ వశమె హరి శ్రీకృష్ణా!





బలమెవ్వడు కరిఁబ్రోవను
బలమెవ్వడు పాండుసుతుల భార్యను గావన్
బలమెవ్వడు సుగ్రీవుకు
బలమెవ్వడు నాకు నీవె బలమౌ కృష్ణా!

SCERT TELANGANA

దండమయా విశ్వంభర!
దండమయా పుండరీక దళనేత్ర! హరీ!
దండమయా కరుణానిధి!
దండమయా నీకు నెపుడు, దండము కృష్ణా!





నారాయణ! లక్ష్మీపతి!
నారాయణ! వాసుదేవ! నందకుమారా!
నారాయణ! నిను నమ్మితి
నారాయణ! నన్నుఁ బ్రోవు నగధర! కృష్ణా!

దిక్కెవ్వరు ప్రహ్లాదుకు
దిక్కెవ్వరు పాండుసుతుల దీనుల కెప్పుడున్
దిక్కెవ్వరయ్యహల్యకు
దిక్కెవ్వరు నీవె నాకు దిక్కువు కృష్ణా!





నీ నామము భవహరణము
నీ నామము సర్వ సౌఖ్యనిహవకరంబున్
నీ నామమమృత పూర్ణము
నీ నామము నే దలంతు నిత్యము కృష్ణా!

SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి



(అ) పాఠంలోని పద్యాలు రాగంతో పాడండి.

(ఆ) పాఠంలోని పద్యాలు నేర్చుకున్నారు కదా! ఇట్లాంటి పద్యాలు, పాటలు మీకు వస్తాయా? వాటిని పాడి వినిపించండి.

(ఇ) పాఠంలోని పద్యాలు ఎవరి గురించి ఉన్నవి?

(ఈ) శ్రీకృష్ణుడి గురించి మీకు ఏం తెలుసో చెప్పండి?

## చదువండి

(అ) పాఠం చదువండి. పాఠంలో కింది పదాలు ఏ ఏ పద్యాల్లో ఉన్నాయో గుర్తించండి. గీత గీయండి.

1. బలమెవ్వడు   2. దండమయా!   3. నారాయణ

4. దిక్కెవ్వరు ?   5. నీ నామము   6. హరీ!



(ఆ) కింది పద్యాన్ని తప్పులేకుండా చూసి రాయండి.

నీవే తల్లివి ..................................

..................................................

..................................................

.................................................కృష్ణా!

(ఇ) కింది పదాలు చదువండి. వాటిలోని ప్రాస పదాలు గుర్తించి రాయండి.

| | |
|---|---|
| చిన్న కొంగ | చిట్టి ఉడుత |
| రావి చెట్టు | వెన్న దొంగ |
| పచ్చి గడ్డి | వెండి కొండ |
| పొట్టి బుడుత | చిచ్చు బుడ్డి |
| మొండి బండ | బావి గట్టు |

| | |
|---|---|
| ఉదా: చిన్న - వెన్న | |
| మొండి-వెండి | |
| | |
| | |
| | |

SCERT TELANGANA

**(ఈ) పాఠంలోని పద్యాల ఆధారంగా ఖాళీలు పూరించండి.**

1. నీవే నా పతియు గతియు ....................................
2. ధారాధర నీలదేహ ..............................
3. హరి హరి ....................వశమె హరి శ్రీకృష్ణా!
4. దండమయా నీకు నెపుడు ....................కృష్ణా!
5. దిక్కెవ్వరు నీవె నాకు ....................... కృష్ణా!
6. ........................ నే దలంతు నిత్యము కృష్ణా!





**రాయండి**

**(అ) కృష్ణుడికి ఉన్న పేర్లను రాయండి.**

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

**(ఆ) మీకు తెలిసిన మంచి పనుల గురించి రాయండి.**

__________________________________________

__________________________________________

__________________________________________

__________________________________________

__________________________________________

SCERT TELANGANA

## సృజనాత్మకత

కింది బొమ్మకు రంగులు వేయండి. దాని గురించి నోటు పుస్తకంలో రాయండి.



CERT TELANGANA

# పదాలు - అర్థాలు

**అ**

అంబు - అంబువు, నీరు
అమృతము - దేవతల ఆహారము
అర్పించుట - సమర్పించుట

**ఆ**

ఆరగించుట - తినుట

**ఉ**

ఉత్సవం - పండుగ
ఉసికె - ఇసుక

**ఎ**

ఎరుక - తెలియజేయుట

**ఏ**

ఏలేటి - పాలించేటి

**ఒ**

ఒడిసి పట్టుట - భద్రంగా పట్టుట

**క**

కచ్చకాయ - గచ్చకాయలు
కరి - ఏనుగు
కరుణ - కనికరము, దయ
కల్వం - చిన్న రోలు
కీస - జేబు
కొప్పెర - స్నానం కొరకు నీళ్ళు కాచేది
కౌచిప్ప - ఆలుచిప్ప (ఆల్చిప్ప)

**గ**

గట్క - జొన్న అన్నం
గతి - తోవ, దిక్కు
గుమ్మి - ధాన్యం నిలువ చేసేది

**ఘ**

ఘనం - గొప్ప

**చ**

చిలుక్కొయ్య - బట్టలు వేలాడదీసేది
చెండు - బంతి
చెలక - సాగులో లేని పంటభూమి
చెలిమె - నీటి గుంట

**త**

తలంచుట - అనుకొనుట, ఊహించుట
తవ్వ - ధాన్యం కొలిచేందుకు ఉపయోగించేది
తీరైన - చక్కనైన

**ద**

దానవులు - రాక్షసులు
దిమ్మిస - నేలను గట్టిపరిచే పనిముట్టు
దీనంగా - జాలిగా
దొంతులు - ఒకదానిపై ఒకటి పెట్టుట
దొప్ప - ఆకుతో చేసిన గిన్నె

SCERT TELANGANA

**న**

నందకుమారుడు - కృష్ణుడు
నక్షత్రాలు - చుక్కలు
నామము - పేరు
నిత్యము - ఎల్లప్పుడు
నీల దేహం - నల్లని శరీరం
నేత్రం - కన్ను

**ప**

పగ్గం - తాడు
పతి - ఏలినవాడు, భర్త
పబ్బతి - చేతులు జోడించడం
పాతకము - పాపము
పిన్నీసు - కాంట
పూర్ణము - నిండిన, సమస్తము

**బ**

బొక్కెన - బావిలోంచి నీళ్ళు తోడే సాధనం
బ్రోచు - కాపాడు

**భ**

భవము - పుట్టుక

**మ**

మత్తడి - అలుగు (చెరువు అలుగు)
మహత్త్వము - గొప్పతనము
మాను - చెట్టు
మాసం - నెల
మురుకులు - ఒక రకమైన పిండి వంట, మురుకులు
మెత్త - దిండు / టక్కె
మేదరి సిబ్బి - కంక బొంగుతో చేసిన కంచం

**ర**

రుసరుస - కోపం

**ల**

లగ్గం - పెండ్లి
లక్ష్మీపతి - విష్ణువు

**వ**

వాసుదేవుడు - కృష్ణుడు
విసుర్రాయి - గింజలు విసిరేది
వెలయగ - ప్రకాశించు, వెలయు
వేము - వేప
వైరి - శత్రువు

**శ**

శయనం - మంచం
శయనించు - పండుకొను, నిద్రపోవు

**స**

సంబురం - సంతోషం, ఆనందం
సఖుడు - స్నేహితుడు
సర్వ - చిన్న బిందె
సుతులు - కుమారులు

**హ**

హరణం - నశింపచేయడం
హరియించు - నశించు

**క్ష**

క్షీరాబ్ధి - పాల సముద్రము

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22